ప్రజాశక్తి
బుధవారం 12 జులై 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

పెళ్లింట..మృత్యు గంట..

- వివాహ రిసెప్షన్‌కు వెళుతుండగా..
- సాగర్ కాలువలో పడ్డ పెళ్లి బస్సు
- ఏడుగురు అక్కడికక్కడే మృతి
- 19 మందికి స్వల్పగాయాలు
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

ప్రజాశక్తి-దరిశి

అంగరంగ వైభవంగా ఆదివారం నాడు వివాహం జరిగింది. బంధుమిత్రులతో ఇళ్లంతా సందడి నెలకొంది. పెళ్లికుమారుడి ఇంట్లో రిసెప్షన్‌లోనూ సందడి చేసేందుకు అందరూ సిద్ధమయ్యారు. పెళ్లికుమార్తె కారులో వెళ్లగా.. పెళ్లి కూతురు తండ్రి, బంధువులందరూ ఆర్టీసీ ఇంద్ర బస్సులో కాకినాడలో వరుడి ఇంటి వద్దకు సోమవారం రాత్రి బయలుదేరారు. బస్సు బయలుదేరిన కాసేపటికే అదుపుతప్పి సాగర్ కాలువలో పడిపోవడంతో అర్ధరాత్రి హాహాకారాలు, ఆర్తనాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఏం జరిగిందో తెలుసుకొనే లోపే ఏడుగురి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

వివాహం అనంతరం పెళ్లికుమారుడి ఇంటి వద్ద వివాహ రిసెప్షన్‌కు వెళుతుండగా ఇంద్ర ఆర్టీసీ బస్సు సాగర్ కాలువలో పడటంతో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందారు. 19 మంది గాయపడ్డారు. ఈ ఘటన దర్శి పట్టణంలోని పొదిలి రోడ్డులో సోమవారం రాత్రి జరిగింది. ▶ 2లో



ప్రమాదం జరిగిన స్థలం.. ఇన్‌సెట్లో మృతులు



ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ, కలెక్టర్ దినేష్‌కుమార్

ఏం జరిగిందో అర్థం కాలేదు..

పెళ్లి కుమార్తె తండ్రి షేక్ షిరాజ్

బస్సు ప్రమాదం జరిగినప్పుడు అక్కడ ఏమి జరిగిందో అర్థం కాలేదు. చిమ్మచీకటిలో అయోమయంగా ఉంది.ఎక్కడ ఉన్నామో తెలియని పరిస్థితిలో ఉన్నాం. బస్సు మొదటగా పైపులైన్ మీద టైర్లు ఎక్కడంతో అందరు భయపడ్డారు. ఎవరికి వారు భయాందోళనలో ఉన్న సమయంలో కాలువలో పడటంతో పెద్ద శబ్దం వచ్చింది. ఒకరి మీద ఒకరు పడి ఉన్నారు. నేను మధ్యలో కూర్చొని ఉండటంతో స్వల్పంగా గాయపడ్డా. ముందు కూర్చున్నవారు కొంతమంది డ్రైవరు తలుపు తీసి బయటకు వచ్చి 108కు ఫోన్ చేశారు. ఆ సమయంలో ఎవరు ప్రాణాలతో ఉన్నారో, ఎవరు లేరో కూడా అర్థం కాలేదు. తరువాత 108 వాళ్లు, పోలీసులు వచ్చి అందరినీ బయటకు తీశారు.



తీవ్ర ఆవేదనలో పెళ్లి కుమార్తె తండ్రి షేక్ షిరాజ్



క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఎస్‌పి మల్లికగర్గ్

బీసీ బాలుర హాస్టల్‌లో అర్థాకలి

సందర్శించిన ఎస్ఎఫ్ఐ నేతలు 6లో

గుండ్లకమ్మ ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టాలి

17న కలెక్టరేట్ వద్ద ధర్నా 6లో

దూసుకొచ్చిన మృత్యువు

- బైక్‌ను ఢీకొన్న కోళ్ల వ్యాన్
- ఇద్దరు దుర్మరణం

3లో



ఒంగోలులో రెండోరోజు నిరసనలో పాల్గొన్న అంగన్‌వాడీలు



బాపట్లలో మానవహారం నిర్మిస్తున్న అంగన్‌వాడీలు

సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెకు సిద్ధం

- ఒంగోలు, బాపట్లలో అంగన్‌వాడీల మానవహారం
- బాపట్లలో ముప్పావు గంట పాటు నిలిచిన ట్రాఫిక్

8లో

ఒంగోలు పార్లమెంట్‌కు వైసిపి అభ్యర్థిగా వైవి తనయుడు?

- విక్రాంత్‌రెడ్డిని పెట్టే యోచనలో సిఎం జగన్
- పోటీకి టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి సుముఖంగా లేనందునే ఈ నిర్ణయం



విక్రాంత్‌రెడ్డి (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లా రాజకీయాల్లో అనూహ్య మార్పులు చోటుచేసుకునే దిశగా పరిణామాలు జరుగు తున్నాయి. రానున్న ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు బరిలో వైసిపి నుంచి టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డిని అభ్యర్థిగా పోటీలో ఉంచాలనే ఆలోచనలో సిఎం జగన్ ఉన్నట్లు సమాచారం. ఈ విషయం పార్టీ వర్గాల్లోనూ కొద్ది రోజులుగా చర్చ సాగుతోంది. సిఎం జగన్ ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి వ్యవహారంపై ప్రత్యేకంగా దృష్టి సారించడం కూడా చర్చనీయాంశంగా మారింది. గత ఎన్నికల్లో ఆఖరుఘట్టంలో మాగుంట శ్రీనివాసులరెడ్డి పార్టీలోకి చేరి ఎంపీగా పోటీ చేసి గెలిచిన సంగతి తెలిసిందే. అప్పట్లో వైవి తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. అప్పటి రాజకీయ పరిస్థితులు, జిల్లా నేత ఒత్తిళ్లు కారణంగానే అధినేత ఆ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. అధికారంలోకి వచ్చాక వైవి. సుబ్బారెడ్డిని టిటిడి ఛైర్మన్‌గా నియమించారు. ఇప్పటికీ ఆయన కొనసాగుతున్నారు. ఇటీవల ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి ఈడీ కేసులతో కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో ఒంగోలు పార్లమెంటులో పోటీ చేయాలని సిఎం జగన్ ఇటీవల టిటిడి ఛైర్మన్ వైవిని కోరారని సమాచారం. అయితే ఆయన పోటీకి సముఖంగా లేరు. పోటీ చేయబోనని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ఆయన తన సన్నిహితులకూ చెబుతున్నారు. దీంతో ఆయన కుమారుడు విక్రాంత్‌రెడ్డిని బరిలోకి దించాలనే ఆలోచనలో సిఎం జగన్ ఉన్నట్లు తెలిసింది. అందుకు వైవి.సుబ్బారెడ్డి కూడా 'మీ ఇష్టం' అనే భావనలో సిఎం జగన్‌కే వదిలేశారని చెబుతున్నారు. దీనిపై తుది నిర్ణయం ఇంకా తీసుకున్నారా? లేదా? అనేది తేలాల్సి ఉంది. తాజాగా చర్చలోకి వచ్చిన ఈ వ్యవహారాలపైనే సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి ▶ 2లో

పెళ్లింట..మృత్యు గంట..

(మొదటిపేజీ తరువాయి)

పొదిలి వాస్తవ్యుడైన షేక్ షిరాజ్ వ్యాపార నిమిత్తం సౌద్ అరేబియాలో నివాసముంటున్నాడు. షిరాజ్ కుమార్తె ఫాతిమాకు కాకినాడకు చెందిన అక్బర్ షరీఫ్‌తో ఈ నెల9న పొదిలిలో వివాహం ఘనంగా నిర్వహించారు. ఈనెల 11న మంగళవారం కాకినాడలో పెళ్లికుమారుడు అక్బర్ షరీఫ్ ఇంటి వద్ద వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొనేందుకు షిరాజ్ కుటుంబసభ్యులు, బంధువులు మొత్తం 37 మందితో పొదిలిలో ఒంగోలు డిపోకు చెందిన ఇంద్ర ఆర్టీసీ బస్సు సోమవారం రాత్రి 12.30 గంటలకు బయలు దేరింది. ఒంటి గంట సమయంలో దర్శిలోని పొదిలి రోడ్డులో గల సాగర్ కాలువ దగ్గర రాగానే ఎదురుగా వస్తున్న ట్రావెల్ బస్సును తప్పించబోయి కాలువలో పడిపోయింది. దీంతో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మృతి చెందిన వారిలో మసీదులో నవాజు చదివే మతపెద్ద అబ్దుల్ హజీద్(65), షేక్ హీనా(6), అబ్దుల్ హానీ (60), షేక్ రమీజ్ (48), ముల్లా నూర్జహాన్ (58), ముల్లా జానీబేగం (65), షేక్ షబీనా (35) ఉన్నారు. సాగరు జలాలు లేకపోవడంతో 19 మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చిమ్మచీకటిగా ఉండటంతో బస్సులో ఏమి జరిగిందో అర్థం కాలేదని పలువురు బాధితులు వాపోయారు. బాగా ఉన్న వారు డ్రైవరు వద్ద డోరు తీసుకుని ముందుకు వచ్చామని, కొంతమంది వెనుక అద్దం పగలగొట్టుకుని వచ్చామని బాధితులు తెలిపారు. స్వల్ప గాయాలతో బయటపడ్డవారు 108కు ఫోన్ చేశారు. క్షతగాత్రులను 108లో దరిశి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన జరిగిన వెంటనే డిఎస్‌పి అశోక్ వర్ధన్‌రెడ్డి, సిఐ జె రామకోటయ్య, ఎస్ఐ రామక్రిష్ణ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఉదయం ఆరు గంటల సమయంలో ఎస్‌పి మల్లికాగార్గ్ దర్శికి వచ్చి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలోని బాధితులను పరా మర్శిం చారు. అనంతరం జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి బాధితులతో మాట్లాడారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని కలెక్టర్ తెలిపారు.

మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా

మృతి చెందినవారి కుటుంబానికి రూ.10 లక్షలు వంతున పరిహారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన స్థానికంగా లేకపోవడంతో మీడియాకు ప్రకటన విడుదల చేశారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.2 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.50 వేలు ఇస్తామని సిఎం ప్రకటించినట్లు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.

ఒంగోలు పార్లమెంట్‌కు వైసిపి అభ్యర్థిగా వైవి తనయుడు?

(మొదటిపేజీ తరువాయి)

సాగుతోంది. అధిష్టానంలో కొందరు తనకు వ్యతిరేకంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత సిఎం జగన్‌ను కలిశారు. అనంతరం తన వైఖరిలోనూ సర్దుబాటు చేసుకున్నారు. ఏదేమైనా మళ్లీ వైవి కుటుంబం ఒంగోలు పార్లమెంటు బరిలోకి దిగేందుకు సిఎం జగనే స్వయంగా ఆలోచన చేస్తున్నారనే చర్చ పార్టీ వర్గాల్లో ఉంది. దీనిపై టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డిని వివరణ కోరగా ఒంగోలు పార్లమెంటులో ఎవరిని అభ్యర్థిగా పెట్టాలనేది సిఎం జగన్ ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

పొన్నలూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళ సారథి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని టిడిపి నాయకులు కోరారు. మండల పరిధిలోని రాజోలుపాడు గ్రామంలోమంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, నాయకులు కర్ణా కోటిరెడ్డి, సన్నమురి నరసింహారావు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలలో ముందంజ

ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ నవీన్ చంద్ర ఝూ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ భారతీయ స్టేట్ బ్యాంక్ ఎప్పుడూ ముందే ఉంటుందని బ్యాంక్ అమరావతి సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ నవీన్ చంద్ర ఝూ తెలిపారు. మంగళ వారం నిర్వహించిన పలు కార్యక్ర మాల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత శింగరకొండలోని శ్రీప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్యాంక్ సామాజిక సేవా కార్యక్రమాల్లో (ఎస్‌సిఆర్)భాగంగా ఆంజనేయ స్వామి దేవస్థానానికి వాటర్ ఫ్రిజ్, కుర్చీలు, కంప్యూటర్లను అందించారు. తర్వాత కొప్పోలులో కొత్తగా ఏర్పాటు చేసిన ఎస్‌బిఐ శాఖను ప్రారం భించారు. అనంతరం ఇటీవల సౌత్ బైపాస్ రోడ్డులో



కొప్పోలు బ్రాంచిని ప్రారంభిస్తున్న సిజిఎం

ఏర్పాటు చేసిన ఆర్ఎసిపిసి విభాగాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో బ్యాంక్ గుంటూరు డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ గులాటి, ఒంగోలు రీజనల్ మేనేజర్ ఎస్. సుబ్రహ్మణ్యం, ఆర్ఎసిపిసి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పిటి. వెంకట్రావు, కొప్పోలు శాఖ మేనేజర్ సునీల్ బాబు, వి. శ్రీనివాసరావు, పివి. చంద్రశేఖర్, చీఫ్ మేనేజర్లు ప్రసాద్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ప్రసాద్, భవానీ శంకర్ , హెచ్ఆర్ మేనేజర్ శ్రీచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యే లక్ష్యం : శిద్దా

ప్రజాశక్తి – ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందంచటమే లక్ష్యంగా రైజ్ గ్రూప్ విద్యా సంస్థలు పనిచేస్తున్నాయని రైజ్ కృష్ణసాయి గ్రూప్ సెక్రటరీ శిద్దా హనుమంతరావు తెలిపారు. రైజ్ కష్ణసాయి గ్రూప్ అటానమస్ హోదా సాధించిన సందర్భంగా మంగళవారం బోర్డ్ రూంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ తమ కోసం మాత్రమే కాక ఇతరుల బాగు కోసం శ్రమిం చాలనే స్ఫూర్తిని నూరి పోసిన కుటుంబం నుంచి విద్యా రంగం లోకి వచ్చానని తెలిపారు. సాంకేతిక ఉన్నత విద్యలోకి అడుగుపెట్టామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంజినీరింగ్ వంటి ఉన్నత విద్యకు నోచుకోలేక పోతున్నారు. ఎవరూ ఇల్లు విడిచి ఇతర ప్రదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, భయాలకు చోటు లేకుండా ఒంగోలు లోనే విద్యార్థులకు ప్రొఫెషనల్ గ్లోబల్ విజడమ్‌ను అందించాలని తాము కంకణం కట్టుకున్నామన్నారు. 2020లో ఎన్‌బిఎ అక్రిడిటేషన్, 2022లో న్యాక్ ఎగ్రేడ్, 2023లో అటా నమస్ సాధించటం సంతో షంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో .గ్రూప్ చైర్మన్ ఇస్కాల చిన రంగ మన్నార్, వైస్ చైర్మన్ శిద్దా సూర్యప్రకాశ్ రావు. గ్రూప్ కోశాధికారి శిద్దా భరత్, మేనేజ్‌మెంట్ సభ్యురాలు, రాగ చైర్ పర్సన్ శిద్దా ప్రవల్లిక, గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ ఎవి. భాస్కరరావు తెలిపారు. గాంధీ గ్రూప్ ప్రిన్సిపల్ డాక్టర్ కెవి. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వేలం నోటీసు

IN THE COURT OF THE PRL.SR CIVIL JUDGE BAPATLA :BAPATLA

E. P. No: 28 /2012

in

OS.No :192/08

Between
Ganipisetty Jagan Mohan Rao, S/o Surya Narayana, Hindu, aged about 62 years, cultivation, R/o Attota village , kollipara mandal, Tenali DMC. ....D.Hr

V/S

Gopi Setty Nancharaiah,
S/o Ganapati,Hindu,aged about 69 years,RTO Agent R/o RTC old bus stand,Bajaj showroom Building,GBC Road,Bapatla Mandal and DMC.

పై నెంబరు అమలులో J.Dr తాలూకు ఈ క్రింది తెలిపిన EP షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది.27-07-2023 తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటల 30 నిమిషములకు బహిరంగ వేలము జరుగునని తెలియపరచడమైనది.కావున వేలం పాటలో పాల్గొను వారు వేలం పాటలో పాల్గొన వచ్చును.

షెడ్యూలు

Item. No : 01

Narasaraopet Registration District BaPatla sub-Dist-Bapatla Town, D.No. 956/13, AC.0-10 cents,D.No.956/14 , AC .0.51 cents, Old War d.No.13,new Ward no.12, total extent of AC .0.61 Cents Old assessment No.5240 and New assessment No.3059,Door. no. 6-7-6 of OLD tiled house bounded by
EAST: Devalampati Gangamma
SOUTH: Mara Annapurnamma
WEST : Gottipati Ganapati -107.5
NORTH : Sarkar Road-11.6 feet
D.Hr Value : Rs.20,00,000/-
Ameen Value Rs 30,00,000/-

Item. No.2

Narsaraopet Registration District, Bapatla - Sub -Distrct -Bapatla-Town- D No.956/13 Vacant site bounded by
EAST : Devalampati Gangamma -18 feet.
South : Routhu Sankara Rao -253 feet,
West : Gatla Durgamma & Others -39.9,
North : Sarkar Road -72
The total of Item.No. 1 and 2 is 203/ 1/2 Sq.Yards.
D.Hr.Value: Rs.10,00,000/-
Amen Value : 15,00,000/-

Item.No.3

Narsaraopet Registration District, Bapatla - Sub -Distrct -Bapatla-Town- D No.956/13 Vacant site bounded by
EAST : Sarkar Donka-30.3
South : Kala Suryanarayana etc.-25
West : Gopisetty Ganapati, Devarampati Gangamma 2nd item land, Devarampati Purnaiah's Sons Etc .
North : Gopisetty Ganapati,Devarampati Gangamma 2nd item land, Devarampati Purnaiah's Sons Etc .
D.Hr.Value Rs. 60,000/-
Ameen Value : 1,00,000/-

D.Hr తరపు అడ్వకేట్
పులిపాక రఘురాం
మేక శ్యామలదేవి
అడ్వకేట్,విజయలక్ష్మీపురం, బాపట్ల.
బాపట్ల జిల్లా.

విద్యార్థులకు అభినందనలు

యర్రగొండపాలెం : ఎక్స్‌ప్లోరా ఒలంపియాడ్ టాలెంట్‌లో స్థానిక కష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సష్టించారు. 14 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను కష్ణవేణి టాలెంట్ స్కూల్ అధినేత రాజు, ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కష్ణ అభినందించారు.

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది

ముశెట్టి సాయి మనోజ్, తండ్రి: ముశెట్టి చిన్న శ్రీనివాసులు నకు చెందిన ఒరిజినల్ పాస్‌పోర్టు మార్కాపురం పట్టణంలోని కోర్టు సెంటరులో 07/07/2023వ తేదీన పోయినది. పాస్‌పోర్టు నెంబర్ : V3159012. వెతికినా కనిపించ లేదు. ఎవరికైనా దొరికినయెడల తమకు అందజేయ గలరని మనవి.

ఇట్లు
ముశెట్టి సాయి మనోజ్
సెల్: 7660987692.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్ నెం.405/21

బొంతల వెంకటనారాయణగుప్త ....వాది
వర్సెస్
మంచికంటి వెంకటరంగసుబ్బరాయుడు.... ప్రతివాది

ప్రతివాది అడ్రసు:
మంచికంటి వెంకటరంగసుబ్బరాయుడు
తండ్రి : శ్రీనివాసరావు, డోర్.నెం.6-91,
నక్కావారివీధి,బేస్తవారిపేట గ్రామం& పోస్టు
& మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా బాకి రాగోరి ప్రతివాది అయిన నీపైన దావా దాఖలు చేసివున్నారు. శ్రీ కోర్టు వారు నీవు హాజరగుటకు తేది:02-08-2023న వాయిదా వేసినారు. వాయిదా రోజు ఉదయం 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గానీ, నీ వకీలు గారి ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు దావా తీర్మానం చేయుదరని తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
గిద్దలూరు **వల్లెల వెంకటరామిరెడ్డి**
తేది:11-07-2023 **వాది తరపు అడ్వకేటు,**
గిద్దలూరు.
సెల్ నెం.9885927205

దస్తావేజు పోయినది

బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం దుద్దుకూరు గ్రామమునకు చెందిన ముప్వా అంజనీ కుమారి W/o సుభాష్ చంద్రబోసుకు చెందిన ప్రకాశంజిల్లా, సంతనూతలపాడు పేర్నమిట్ట గ్రామ సర్వేనెంబర్ 5/1C2లో 1800 చదరపు గజముల విస్తీర్ణం గల స్థలానికి చెందిన దస్తావేజు పోయినది. ఇంకొల్లు నుండి దుద్దుకూరు ఆటోలో వచ్చుచుండగా పోయినది. దొరికినవారు క్రింది మా చిరునామాకు చేర్చ వలసినదిగా ప్రార్ధన

ఇట్లు
ముప్వా అంజనీకుమారి
W/o సుభాష్ చంద్రబోసు
దుద్దుకూరు గ్రామము
ఇంకొల్లు మండలం, బాపట్ల జిల్లా
సెల్ : 89858 2814

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐఎ :652/21

ఓఎస్ నెం.405/21

బొంతల వెంకటనారాయణగుప్త ....పిటిషనరు/వాది
వర్సెస్
మంచికంటి వెంకటరంగసుబ్బరాయుడు
.... రెస్పాండెంటు/ప్రతివాది

రెస్పాండెంటు అడ్రసు:
మంచికంటి వెంకటరంగసుబ్బరాయుడు
తండ్రి : శ్రీనివాసరావు, డోర్.నెం.6-91,
నక్కావారివీధి, బేస్తవారిపేట గ్రామం& పోస్టు
& మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటీషనరు దావాలో మీరు రెస్పాండెంటు/ప్రతివాది అయివున్నారు. పిటిషనరు/వాది పిటిషనరు పరిహారం రాగోరి ఆర్డరు 38 రూలు 5 సిపిసి ప్రకారం నీపైన గిద్దలూరు శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో పిటిషను దాఖలు చేసినందున సదరు పిటిషనులో మీరు హాజరగు నిమిత్తం తేది:02-08-2023న వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం 10:30 ని॥లకు నీవు స్వయంగా గానీ నీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
గిద్దలూరు **వల్లెల వెంకటరామిరెడ్డి**
తేది: 11-07-2023 **పిటిషనరు అడ్వకేటు,**
గిద్దలూరు.
సెల్ నెం.9885927205

గ్రామ పంచాయతీ కార్యాలయము, మూలగుంటపాడు

ఆర్.ఓ.సి.నెం: 16/2023, **టెండరు ప్రకటన** **తేది: 11-07-2023.**

ప్రకాశం జిల్లా, శింగరాయకొండ మండలములోని మూలగుంటపాడు గ్రామ పంచాయతీ నందు 2023-2024 సంవత్సరమునకు ఈ దిగువ తెలిపిన సామానులు సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు తేది : 19-07-2023మధ్యాహ్నం 2-00 గం//లకు పంచాయతీ కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4-00 గం//లకు గ్రామ పంచాయతీ సర్పంచ్ గారి సమక్షములో టెండర్లు తెరవబడును. ఆసక్తి గలవారు ఈ క్రింది వివరముల ప్రకారము టెండరు ధరావత్తు చెల్లించి రశీదును టెండరు షెడ్యూల్ కి జతపరచవలెను.ధరావత్తు చెల్లించని మరియు సకాలములో రాని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	వివరము	ధరావత్తు
1.	మూలగుంటపాడు గ్రామ పంచాయతీనకు 2023-2024సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్. సామానులు సప్లై చేయుట.	రూ.2,000 /-
2.	మూలగుంటపాడు గ్రామ పంచాయతీనకు 2023-2024సంవత్సరమునకు అవసరమైన పి.డబ్ల్యు.యస్. స్కీము సామానులు సప్లై చేయుట.	రూ.2,000 /-
3.	2023-2024సంవత్సరమునకుపి.హెచ్. సిబ్బంది మరియు ఇతర సిబ్బందికి దుస్తులు, కొబ్బరినూనె, సబ్బులు పాదరక్షలు సప్లై చేయుట.	రూ.2,000 /-

షరతులు:- 1.టెండరు దారులు జి.యస్.టి., పాన్ కార్డు, బ్యాంక్ అకౌంటు నంబరు కలిగిన వారు మాత్రమే టెండర్లలో పాల్గొనవలెను.
2.టెండరు దారులు ప్రతి వస్తువుకు బహిరంగ మార్కెట్ ధరలకు అనుగుణంగా మాత్రమే టెండరు వేయవలెను.
3.గ్రామ పంచాయతీకి ప్రదానముగా కావలసిన పి.హెచ్. సామానులు సున్నం, బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్ మరియు సోడియం హైపో క్లోరైడ్ మొ//న వాటికి ఎక్కువ ధరలు కోడ్ చేసి మిగిలిన వాటికి తక్కువ ధరలు కోడ్ చేసి టెండరు పొందుటకు టెండరు దారు ప్రయత్నించుటకు పంచాయతీ అంగీకరించబడదు.
4. సరఫరా చేయబడు ప్రతి వస్తువు సరియైన క్వాలిటీ మరియు క్వాంటిటి కలిగి యుండవలెను.
5. రవాణా ఖర్చులు టెండరుదారులే భరించవలెను.
6. సప్లై ఆర్డరు మరియు అగ్రిమెంటుకు అనుగుణంగా టెండరుదారులు వస్తువులను సరఫరా చేయవలసి ఉంటుంది.
7. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి పేమెంట్ చెయ్యబడును.
8. టెండరును ఆమోదించుట లేదా తిరస్కరించే అధికారం గ్రామ పంచాయతీకి కలదు.
9. అనివార్య కారణముల వలన టెండరు తేదిని రద్దుపరచే అధికారము పంచాయతీ కార్యదర్శి గారికి కలదు.

(సం) శ్రీ కె.రామారావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, మూలగుంటపాడు

దూసుకొచ్చిన మృత్యువు

మోటారు బైకును ఢీకొన్న కోళ్ల వ్యాను
ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

ప్రజాశక్తి-వేటపాలెం

కోళ్ల వ్యాన్ రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. ఆ ఇద్దరు విద్యార్థులు ఐదు నిమిషాల్లో కాలేజీకి చేరుకొంటారనగా రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. ఈ ఘటన మంగళవారం ఉదయం వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం బైపాస్ జంక్షన్ వద్ద జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల ఇమ్మిడిశెట్లపాలేనికి చెందిన అజయ్‌కుమార్(20), దేశాయిపేట ఐటిఐ సిలోన్ కాలనీకి చెందిన గౌరి సూర్యవర్ధన్(19)లు స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ డిప్లమా పూర్తి చేసుకున్నారు. కళాశాలకు వెళ్లి సర్టిఫికెట్లు తెచ్చుకోవాలని తలంచారు. అజయ్‌కుమార్ సూర్యవర్ధన్ ఇంటికి వెళ్లి ఇద్దరూ కలిసి బైక్‌పై కాలేజీకి బయలుదేరారు. దేశాయిపేట సర్వీసు రోడ్డు నుంచి చల్లారెడ్డిపాలెం బైపాస్ జంక్షన్ ఎక్కుతుండగా చీరాల వైపు వెళుతున్న ఫారం కోళ్ల వ్యాన్ అతివేగంగా బైక్‌పైకి దూసుకొచ్చింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో విద్యార్థులు ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. వ్యాన్



గౌరి సూర్యవర్దన్ (ఫైల్)





సంఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపడుతున్న కరణం వెంకటేష్

బోల్తా పడడంతో దాని డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయి స్వల్పంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో మరొకరు కూడా స్వల్పంగా గాయపడ్డారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి చిన్నగంజాం మండలం కడవకుదురుకు వెళుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా గమనించి స్థానిక తహశీల్దార్ అశోక్‌వర్ధన్‌ను వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన దారి గుండా వెళుతున్న చీరాల వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు ఘటనా స్థలానికి చేరుకొన్నారు. మృత్యువాత పడిన విద్యార్థుల గురించి ఆరా తీశారు. బంధువులకు సమాచారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని తన అనుచరులకు పురమాయించారు. ఘటనా స్థలం దగ్గర నుంచే పోలీసులకు, 108 వాహనానికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొన్న చీరాల రూరల్ సిఐ ఎ మల్లిఖార్జునరావు మీడియాతో మాట్లాడారు. బారికేడ్ల వద్ద ప్రజలు నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. కోళ్ల వ్యాను అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించినట్లు సిఐ తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం ఆ ఇద్దరి మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పేదాకా వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ అక్కడే ఉన్నారు. సిఐ వెంట ఈపురిపాలెం ఎస్ఐ జనార్దనరావు, వేటపాలెం రైటర్ సీతారామిరెడ్డి ఉన్నారు.

మొన్న వాగులో కొట్టుకుపోయిన చెల్లి..
నేడు రోడ్డు ప్రమాదంలో అన్న..

ఘోర రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన గౌరి సూర్యవర్ధన్ తల్లిదండ్రులు రవికుమార్, కుమారిల శోకం ఎవరూ తీర్చలేనిది. గత యేడాది సెప్టెంబరు 26న (26-09-2022) అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం సోకులేరు వాగులో చెల్లి సువర్ణ కమల ప్రమాదవశాత్తు కొట్టుకుపోయింది. ఇప్పుడు అన్న సూర్యవర్ధన్ రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. పిల్లలిద్దరూ రెండు ప్రమాదాల్లో చనిపోవడంతో ఆ దంపతులు కన్నీరుమున్నీరవుతున్నారు. వారి మరణం ఆ తల్లికి తీరని కడుపుకోతను మిగిల్చింది. ఈ విషాద వార్త సిలోన్ కాలనీ అంతా దావానలంలా వ్యాపించింది. ప్రజలందరూ శోకసంద్రంలో మునిగిపోయారు.

లారీ కిందపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చీరాల

మతిస్థిమితం లేని వ్యక్తి లారీ కింద పడి మృతి చెందిన సంఘటన మంగళవారం పట్టణంలోని పురపాలక సంఘం రోడ్డులో చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం.. మతిస్థిమితం లేని సుమారు 45 సంవత్సరాల వ్యక్తి వెళుతున్న లారీ కింద పడడంతో లారీ చక్రాలు అతనిపైకి ఎక్కాయి. దీంతో తీవ్ర గాయాలు కాగా స్థానికులు గుర్తించి 108 సిబ్బందికి సమాచారం అందించారు. తక్షణమే 108 సిబ్బంది ఆ వ్యక్తిని చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం ఇతని ఒంగోలు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఇతనికి మతిస్థిమితం ఉండదని, పేరు గణేష్ అని చెబుతున్నట్లు పోలీసులు తెలిపారు. దీనిపై ఒకటో పట్టణ సీఐ మల్లికార్జునరావు వివరాలను నమోదు చేసుకొని లారీని స్వాధీనం చేసుకున్నారు.



పండుగలో పాల్గొన్న శిద్దారాఘవరావు దంపతులు

హరిహరక్షేత్రంలో గోరింటాకు పండుగ

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక హరిహరక్షేత్రంలో రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం గౌరవా ధ్యక్షురాలు శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో గోరిం టాకు పండుగ ఘనంగా నిర్వహిం చారు. మంగళవారం స్థానిక ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు పాల్గొని విశేష పూజలు చేశారు. ఈ సంధర్భంగా శిద్దారాఘవరావు దంపతులు వాసవి అమ్మవారికి ఆషాడ సారె అందజేశారు. కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు, శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా సురేష్ దంపతులు, శిద్దా సుధాకర దంపతులు, శిద్దా సాయిబాబు, శిద్దా జయభారతి, శిద్దా పుష్పలత, శిద్దా జయశ్రీ పాల్గొన్నారు.

రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం

ప్రజాశక్తి-పర్చూరు

వచ్చే ఏడాది రాష్ట్రంలో లోక్‌సభ, శాసనసభ స్థానాలకు జరుగనున్న సాధారణ ఎన్నికలకు అవసరమైన తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యాచరణ ప్రణాళికను రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారు ఇచ్చారని పర్చూరు నియోజకవర్గం ఇఓపిఆర్‌డి వెంకట నారాయణ తెలిపారు. స్థానిక పర్చూరు తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరి 1 నాటికి అర్హులైన ఓటర్లు అందరితో కలిపి తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం నిర్ణయించి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటనారాయణ

నట్లు తెలిపారు. ఇఆర్‌ఓలు, ఏఇఆర్‌ఓలు, బిఎల్‌ఓలకు అవసరమైన శిక్షణా కార్యక్రమాన్ని ఈ నెల 1వ తేదీ నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. ఆ కార్యక్రమం జూలై 20 వరకు కొనసాగుతుందని అన్నారు. జనవరి 5న ఓటర్ల తుది జాబితాను ప్రచురిస్తామని ఆయన తెలిపారు. వచ్చే ఏడాది 2024 జనవరి 1 కల్లా 18 సంవత్సరాలు నిండే యువత ఓటర్లుగా తమ పేరును నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి నుంచి అప్పారావు, ఎం రాఘవయ్య, కే హరిబాబు, టీడీపీ నుంచి కే సురేష్, హరి బాబు, కాంగ్రెస్ నుంచి శివనాగేశ్వరారావు, జనసేన నుంచి రవిచంద్ర, సిపిఎం నుంచి శంకరయ్య, బిజెపి నుంచి కృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో పర్చూరు తహశీల్దార్ కె సంధ్యశ్రీ, ఇంకొల్లు తహశీల్దార్ పి బ్రహ్మయ్య, యద్దనపూడి తహసీల్దార్ బి వెంకటరెడ్డి, కారంచేడు తహశీల్దార్ ఎస్ వెంకటరత్నం, మార్టూరు తహశీల్దార్ బి సురేష్ బాబు, ఇడిటి అనిత, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

కుందేరు ఆధునీకరణపై
రాజకీయ పార్టీలు వైఖరి ప్రకటించాలి
సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం

ప్రజాశక్తి-చీరాల

కుందేరు ఆధునీకరణ, ప్రజా ప్రయోజనాలు కాపాడటంపై ప్రధాన రాజకీయ పార్టీలు తమ వైఖరిని ప్రకటించాలని సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా కుందేరు ఆధునీకరణ గురించి మాట్లాడుతున్న ప్రధాన రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు దురాక్రమణకు గురవుతున్న కుందేరు పట్ల నిర్లిప్తత ధోరణి ప్రదర్శిస్తున్నారని అన్నారు. కుందేరు పరిరక్షణ- ప్రజా ప్రయోజనాలు అనే అంశంపై మంగళవారం ఉదయం స్థానిక అంబేడ్కర్ భవనంలో సీపీఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కుందేరులో ఆక్రమణలు రోజురోజుకూ పెరిగిపోతున్నా, ఆక్రమణదారులు వెంచర్లు వేసి అమ్ముకొం టున్నా, అనధికార కట్టడాలు యథేచ్ఛగా జరుతున్నా నివారించాల్సిన అధికారులు ఆక్రమణదారులకు చట్టబద్ధత కల్పించే తరహాలో ప్రభుత్వమే పార్కుల నిర్మాణం పేరుతో కుందేరు భూముల్లో కట్టడాలు నిర్మాణంచేయడం చట్ట విరోధమని అన్నారు. కుందేరు నీటిపారుదలకు అనుగు



మాట్లాడుతున్న సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి ఎన్ బాబురావు

ణంగా అభివృద్ధి చేసి, కుందేరుపై నీటిపారుదల ఉన్నంత వెడల్పున వంతెనలు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. నీటిపారుదలకు అనువైన కుందేరు భూముల్లో సుప్రీంకోర్టు తీర్మానం నిర్ణయం ప్రకారం ఎలాంటి కట్టడాలు చేయకూడ దని ప్రతిపాదనను చర్చకు తెచ్చారు. ఈపాటికి జరిగిన ఆక్రమణలను తొలగించాలని, కుందేరు నీటిపారుదలకు పోను మిగిలిన భూములను తేల్చి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. చీరాల నుంచి చిన్నగంజాం వరకు కుందేరు ఆక్రమణల్లో ఉన్న కుందేరు భూములను తేల్చి సాగుకు అనువైన భూములను పేదలకు పంచాలని కోరారు. సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి నలతోటి బాబురావు అధ్యక్షత వహించారు. సమావేశంలో ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం, చేనేత జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల మోహనరావు, సీపీఎం నాయకులు కొండయ్య, కేవీపీఎస్ అధ్యక్షులు లింగం జయరాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, బీఎస్పీ నాయకులు గొర్రిపాటి రవికుమార్, సమాచార హక్కు చట్టం కార్యకర్త దాసరి ఇమ్మానియేల్, ఎరుకుల హక్కుల పోరాట సంఘం నాయకులు ఎన్ మోహన్ కుమార్ ధర్మా, అంబేద్కర్ ఉద్యోగుల సంఘం నాయకులు చిరంజీవి, దళిత నాయకులు కంచర్ల చిట్టిబాబు, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరు వెంకటేశ్వర్లు, చేనేత ఐక్యవేదిక సంఘం నాయకులు శీలం వెంకటేశ్వర్లు, ఐఎల్టిడి ఫెడరేషన్ నాయకులు గోసాల సుధాకర్, నూకతోటి బాబురావు, కోటి ఇమ్మానియేలు, కాంగ్రెస్ నాయకులు పుష్పరాజ్, శీలం రవి పాల్గొన్నారు. దుడ్డు విజయ్ సుందర్, ఎస్‌టీ సెల్ నాయకులు శ్రీకాంత్, కోటా వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆ జీవోను రద్దు చేయాలి

సీఆర్‌పిల సంఘం అధ్యక్షులు గద్దె రమేష్

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

కేంద్ర ప్రభుత్వం విధానాలకు, సమగ్ర శిక్ష మార్గదర్శకాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం నియమించిన క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సీఆర్‌పి)లను క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్స్ (సీఆర్‌ఎంటి)గా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ వెంటనే రద్దు చేయాలని క్లస్టర్ రిసోర్స్ పర్సన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు గద్దె రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రం మార్టూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2012లో అప్పటి ప్రభుత్వం బీఈడీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ అర్హతలున్న వారిని స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో సీఆర్‌పిలుగా నియమించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక విద్యా సంబంధ కార్యక్రమాలపై నిరంతర పర్యవేక్షణ చేయించేది. పాఠశాలలు, బడి బయట విద్యార్థులపై పర్యవేక్షణ, ఉపాధ్యాయులకు సమాచారం అందించడం వంటి పలు కార్యక్రమాల్లో కీలక బాధ్యతలు నిర్వహించేవారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఒక్కసారిగా సీఆర్‌పి విధుల నుంచి తప్పించి సీఆర్‌ఎంటిలుగా బాధ్యతలు చేపట్టాలని ఏకపక్షంగా జీవో విడుదల చేయడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సీఆర్‌ఎంటి జిఓను రద్దు చేసి సీఆర్‌పిలను యథావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని రమేష్ కోరారు.

త్వరలో కృతిమ అవయవాలు పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం

వికలాంగులకు కృతిమ అవాయవాలు త్వరలో పంపిణీ చేయనున్నట్లు వైసిపి వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి తెలిపారు. స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2020వ సంవత్సరంలో ఎంపి నిధుల ద్వారా అలింకో సంస్థ నిర్వాహకులు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వికలాంగుల గుర్తింపు క్యాంపులు నిర్వహించారన్నారు. అప్పట్లో రెండువేల మంది అర్హులైన వికలాంగులకు వివిధ రకాల పరికరాలకు ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ పరికరాలు జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డుల్లోని గోడౌన్‌లలో నిల్వ ఉంచినట్లు చెప్పారు. జాప్యం కారణంగా కొన్ని వస్తువులు తుప్పు దశకు చేరకున్నాయన్నారు. బ్యాటరీ ట్రై సైకిళ్లు ఇంకా రాలేదన్నారు. సమస్య పరిష్కారం కోసం హైదరాబాద్‌లోని అలింకో సంస్థ సీనియర్ మేనేజర్ కెవి.రాజేష్ దష్టికి తీసుకుని వెళ్లినట్లు చెప్పారు. ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. వచ్చే నెల 15న జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో పరికరాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని ఆయన హామీ ఇచ్చినట్లు గోపాల్ రెడ్డి తెలిపారు.

విద్యుత్ అధికారుల దాడులు

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ విజిలెన్సు అధికారులు మంగళవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భగా విద్యుత్ చౌర్య నిరోధక విభాగం ఒంగోలు ఎగ్జిగ్యూటివ్ ఇంజినీర్ డిపిఇ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మొత్తం 2475 సర్వీసులు తనిఖీ చేసినట్లు తెలిపారు. 119 సర్వీసుల లబ్ధిదారులు ఆక్రమంగా విద్యుత్ వినియోగించుకున్నట్లుగా గుర్తించి రూ.4,33,000 అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. అక్రమ విద్యుత్ వినియోగించేవారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ దాడుల్లో కందుకూరు డివిజన్ విద్యుత్ శాఖ అధికారి అత్తంటి వీరయ్య, శింగరాయకొండ ఎడిఎ పి.యుగంధర్, కందుకూరు టౌన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాఘవేంద్రరావు, కొండపి ఎఇ కుంచాల కోటయ్య పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు నిరసన

ప్రజాశక్తి-దరిశి

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు దరిశి గడియారస్తంభం సెంటర్‌లో గ్రామ వాలంటరీలు, వైసిపి నాయకులు నిరసన తెలిపారు. పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ముందుగా పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మతో ఎంపిడిఒ ఆఫీసు నుండి ర్యాలీగా బయలుదేరి గడియారస్తంభం సెంటర్‌లో నిరసన తెలిపి.. దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టరు కుమ్మిత అంజిరెడ్డి, వైసిపి మండల కన్వీనరు వెన్నపూస వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వేమిరెడ్డి చెన్నారెడ్డి, వైస్‌ఎంపిపిలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, ఎంపిటిసి సుబ్బారెడ్డి, నాయకులు రంగారెడ్డి, కరుణానిధి, జగన్మోహన్‌రావు, గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

సైకో ప్రభుత్వాన్ని సాగనంపుదాం

● కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు ● విజయవంతంగా లోకేష్‌కు సంఘీభావ పాదయాత్ర



చీరాలలో..

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని వైసిపి పాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిందని, రాష్ట్రానికి తిరిగి పూర్వ వైభవం రావాలంటే సైకో ప్రభుత్వాన్ని సాగనంపాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తయిన నేపథ్యంలో ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గంలో చేపట్టిన సంఘీభావ పాదయాత్రకు తెలుగు తమ్ముళ్లు కదం తొక్కారు. ఈ సందర్భంగా సాయంత్రం 4గంటలకు కేపాల్ ఆయిల్మిల్ పాతగేటు నుంచి ప్రారంభమైన పాదయాత్ర వేటపాలెం వరకు కొనసాగింది. ఈ పాదయాత్రలో పార్టీ శ్రేణులు, నాయకులు అభిమానులు భారీ స్థాయిలో పాల్గొనడంతో ఆ రహదారి అంతా పసుపు జెండాలతో రెపరెపలాడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా లోకేష్ పాదయాత్రను విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, వైసీపీ ప్రభుత్వంతో విసిగి వేసారిన రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాబోయే ఎన్నికలలో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వటం తథ్యమని, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. అనంతరం పాదయాత్రలో స్థానికులకు పలు దుకాణాలలో తెలుగుదేశం పార్టీ కరపత్రాలను అందజేస్తూ సంఘీభావ పాదయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కౌతవరపు



పిట్టలవానిపాలెంలో..

జనార్ధన్, గజవల్లి శ్రీను, జాగాబత్తుని పోతురాజు, చింతా రామకృష్ణారావు, నాశిక వీరభద్రయ్య, నిమ్మల పిచ్చయ్య, బుద్ధి బసవాచారి, దుర్గామల్లేశ్వరి, బొగ్గుల పార్థసారధి, ఒలుకుల అయ్యప్ప, కొమ్మనబోయిన రజని, యర్రా శివనాగమల్లేశ్వరి, శివప్రసాద్, పులిపాటి శేఖర్, కవిత, విజయలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిట్టలవాని పాలెం: రాష్ట్ర ప్రజలకు భరోసానిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా 2వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పిట్లవానిపాలెం మండలం ఖాజీపాలెం రామాలయం వద్ద నుంచి పిట్టలవానిపాలెం సెంటర్ వరకు చేపట్టిన సంఘీభావ పాదయాత్రలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ అభినందలు తెలిపారు. ముందుగా యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ఖాజీపాలెం సీతా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకొని పాదయాత్ర ప్రారంభించారు. దారిపొడవునా కార్యకర్తలు బాణసంచా పేలుస్తూ, పూలు వేదజల్లుతూ మహిళలు మంగళ హారతులు ఇస్తూ వేగేసిన నరేంద్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీడియాతో నరేంద్రవర్మ మాట్లాడుతూ మా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతంగా 2వేల కిలోమీటర్లు పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పాదయాత్ర సజావుగా సాగకుండా ఈ వైసీపీ ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టించి అడ్డుకోవాలని చూసిన మొక్కవోని పట్టుదలతో లోకేష్ ప్రజల వద్దకు వెళుతున్నారు. యువగళం కు వస్తున్న ప్రజా స్పందన, మద్దతు చూస్తుంటే ఈ రాక్షస ప్రభుత్వం మీద ప్రజలు ఎంతగా విరక్తి చెంది ఉన్నారో అర్థం అవుతోందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అనడానికి ఈ ప్రజా స్పందన నిదర్శనం అన్నారు. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకొంటూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తాము చేయబోయే మంచిని వివరిస్తూ లోకేష్ భరోసా కల్పిస్తున్నారని అన్నారు. మహిళలు, నిరుద్యోగ యువత పెద్దఎత్తున తరలివచ్చి పాదయాత్రలో పాల్గొంటూ తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే తమ బతుకులు బాగుపడుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి అవ్వాలని ఆకాంక్షిస్తూ నరేంద్రవర్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంఘీభావ పాదయాత్రలో వేలాదిగా తెలుగుదేశం పార్టీ నాయకులు నిజాం, మీరా, ఖాసీం, కార్యకర్తలు తదితరులు పాల్గొని తమ మద్దతు తెలియజేశారు.

భట్టిప్రోలు: టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్



బల్లికురవలో..

యువగళం పాదయాత్ర రెండు వేల కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దానికి సంఘీభావంగా మంగళవారం వెల్లటూరు నుంచి భట్టిప్రోలు మార్కెట్ యార్డు వరకు పాదయాత్ర కొనసాగింది. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో వెల్లటూరులో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సంఘీభావ యాత్ర భట్టిప్రోలు రైలు గేటు నుంచి రథం సెంటర్, చావలి సెంటర్ మీదుగా బస్టాండ్ సెంటర్ నుంచి మార్కెట్ యార్డు వద్ద గల ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టిడిపి విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దంకి: నారా లోకేష్ పాదయాత్ర 2వేల కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అద్దంకి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో బల్లికురవ మండలంలోని అంబడిపూడి గ్రామ శివాలయంలో ప్రత్యేక పూజలు మంగళవారం నిర్వహించారు. అనంతరం పాదయాత్రగా బయలుదేరి బల్లికురవ కూడలిలోని నందమూరి తారక రామారావు విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ పరిశీలకుడు షేక్ షమీమ్ ఖాన్ పట్టణ 5 మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగు యువత మహిళా రైతు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సాంస్కతిక అనుబంధ విభాగాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



భట్టిప్రోలులో..



ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

జనాభా నియంత్రణతోనే దేశ ప్రగతి

డిఎంహెచ్ఒ విజయమ్మ

ప్రజాశక్తి-బాపట్ల

కుటుంబ సంరక్షణ, శ్రేయస్సు కోసం కుటుంబ నియంత్రణ తప్పని సరిగా పాటించాలని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ విజయమ్మ అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర్య అమృత మహోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించారు. జనాభా నియంత్రించడంలో పురుషులు కీలక పాత్ర పోషించాలన్నారు. పురుషులు సంపాదనపరులై కుటుంబ పోషణకు సరిపడా ఆర్థిక పరిపుష్టిని సాధించ గలిగినప్పుడే వివాహం చేసుకోవాలని అన్నారు. మొత్తంగా జనాభాను నియంత్రించి దేశ పురోభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. పట్టణం ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ టి వెంకటేశ్వర్లు సివి రమాదేవి డిఎంఓ రమాదేవి, ఆశా కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న తహశీల్దార్ జివి సుబ్బారెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి భీమయ్య

మానవ మనుగడకు మొక్కలే ఆధారం

ప్రజాశక్తి-అద్దంకి

శ్రీ నగరవేశ్వర స్వామి వారి దేవస్థానం (వెయ్యి స్తంభాలు దేవస్థానం) ప్రాంగణంలో పర్యావరణ ప్రేమికుడు మన్నం త్రిమూర్తులు సారథ్యంలో జిల్లా అటవీ శాఖ అధికారి ఎల్ భీమయ్య, అద్దంకి తహశీల్దారు జివి సుబ్బారెడ్డిచే దేవాలయ ప్రాంగణంలో ఉసిరిక మొక్కను నాటించారు. ఈ సందర్భంగా భీమయ్య మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణహితంగా మెలగాలని అన్నారు. తహశీల్దారు జివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మన ద్వారా మనం పెంచే మొక్కలు మనకు మన భావితరాలకు ప్రాణం పోస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, మాజీ రోటరీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు వేయి స్తంభాల దేవస్థానం మాజీ ట్రస్టీ సభ్యులు మొరకొండ ధనుంజయరావు, తిమ్మాయపాలెం సర్పంచ్ అంగలకుర్తి హనుమయ్య, దేవస్థానం పూజారి కంఠంరాజు సత్యనారాయణ శర్మ, విరాట్ పాల్గొన్నారు.

తీరని విషాదం..



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్, జడ్‌పి చైర్‌పర్సన్ వెంకాయమ్మ

శోక సముద్రంలో బాధిత కుటుంబాలు

ప్రజాశక్తి-పొదిలి

వివాహ వేడుకల్లో సరదగా గడిపారు. రిస్పెషన్‌లో సందడి చేసేందుకు బస్సులో బయలు దేరారు. ఇంతలోనే నీటి పైపులైన్ దిమ్మె రూపంలో మృత్యువు ఎదురైంది. ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించే క్రమంలో బస్సు సిమెంట్ దిమ్మెను ఢీకొని కాలువలో బోల్తాకొట్టింది.

పొదిలి పట్టణానికి చెందిన ఓ యువతికి కాకినాడకు చెందిన యువకుడితో ఆదివారం స్థానిక మంజునాథ కళ్యాణ మండపంలో వివాహం జరిగింది. సోమవారం వలీమా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కాకినాడలో పెళ్లి కుమారుడి ఇంట్లో జరిగే రిస్పెషన్ కార్యక్రమానికి ఒంగోలు డిపోకు చెందిన ఇంద్ర ఆర్‌టిసి బస్సులో బయలుదేరారు. బస్సు కొత్తరెడ్డిపాలెం దాటిన తరువాత మొదటి సాగర్ కాలువ సమీపంలోకి వచ్చే సరికి ఎదురుగా వస్తున్న ట్రావెల్స్ బస్సు, లారీలను తప్పించే క్రమంలో మంచినీటిపైపు లైన్‌కు సంబంధించిన కాంక్రీట్ దిమ్మెను ఢీకొంది. దీంతో టైరు పలిగిపోయింది. బస్సు అదుపు తప్పి సుమారు 100 అడుగుల దూరంలోనున్న పవర్ ప్లాంట్ కాలువలోకి దూసుకుపోయింది. దీంతో బస్సు డ్రైవర్ రమేష్, సాయి కేకలు వేయడంతో అటుగా వస్తున్న వాహన చోదకులు క్షతగాత్రులను బయటకు తీశారు. అప్పటికే పొదిలి పెద్ద మసీదు ఇమామ్ పెద్ద హఫీజ్ షేక్ అబ్దుల్ అజీజ్(62), ఆయన భార్య షేక్ ఉమ్మోహానీ (54), మనుమరాలు షేక్ షీమా తుహ్రా(5), పెళ్లి కుమార్తె మేనత్తలుగా భావిస్తున్న పొదిలికి చెందిన ముల్లా నూర్జాహాన్ బేగం(58), ఆమె చెల్లెలు చెన్నైకి రమీజా (48), నూర్జాహాన్ బేగం చిన్న కోడలు షేక్ షబీహా (29), మరో సమీప బంధువు ముల్లా జానీ బేగం (65) మృతిచెందాడు.

అబ్దుల్ హజీజ్ సుమారు 40 సంవత్సరాలుగా పెద్ద మసీదు (మర్కజ్ మజీద్)లో ఇమామ్‌గా పని చేస్తున్నారు. వయోభారంతో నడవలేని స్థితి ఉన్నాడు. దూర ప్రయాణం చేయలేవని కుటుంబ సభ్యులు చెప్పినప్పటికీ వారి వినకుండా రిస్పెషన్ వేడుకలకు బయలు దేరాడు. ఆయన మనుమరాలు షీమా తుహ్రా తాను రిస్పెషన్‌కు రానని, అమ్మమ్మ దగ్గరే ఉంటానని చెప్పినప్పటికీ అబ్దుల్ హజీజ్ చిన్నారిని ఆలించి లాలించి తీసుకెళ్లాడు. ఆ చిన్నారి తన తాతయ్య ఒడిలోనే ప్రాణాలు కోల్పోయింది.

పెళ్లి కుమార్తె మేనత్తలు ముల్లా నూర్జాహాన్ బేగం, ఆమె చిన్న కోడలు షేక్ షబీహా మృతి చెందటంతో వారి ఇంట తీవ్ర విషాద ఛాయలు అల ముకున్నాయి. మరో మేనత్త చెన్నై పోలీస్ కమీషనర్ భార్య రమీజా మృతితో వారి ఒక్కగానొక్క కుమార్తె తల్లిని కోల్పోయింది.



క్షతగాత్రురాలిని పరామర్శిస్తున్న కలెక్టర్

మృతుల కుంటుబాలకు ఎక్స్‌గ్రేషియా...

బస్సు ప్రమాదంలో మతి చెందిన మృతులకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయనున్నట్లు ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డితెలిపారు. దర్శిలో క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం ఆయన పొదిలిలో విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మృతుల కుటుంబాలను ఆదుకునేందుకు పరిహారం ప్రకటించారన్నారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.2 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ. 50 వేల వంతున ఇవ్వనున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కసిరెడ్డి వెంకట రమణా రెడ్డి, సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, ఎస్‌కె నూర్జాహాన్ బేగం ఉన్నారు.

జనసేన సంతాపం : ఆర్‌టిసి బస్సు ప్రమాదంపై దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు వరికూటి నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి మతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

కాంగ్రెస్ సంతాపం : దర్శి ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీసీసీ అధికార ప్రతినిధి షేక్ సైదా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మత్యువాత పడటంపై తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తుందన్నారు.

ఆర్‌టిసి నెల్లూరు జోనల్ చైర్‌పర్సన్ బత్తుల దిగ్భ్రాంతి

శింగరాయకొండ : దర్శిలో చోటు చేసుకున్న ఆర్‌టిసి బస్సు ప్రమాదంపై ఎపిఎస్‌ఆర్‌టిసి నెల్లూరు జోనల్ చైర్ పర్సన్ బత్తుల సుప్రజారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యసేవలు మరియు సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎపిఎస్‌ఆర్‌టిసి ఇడి, డిపిటిజి. డిఎంలను ఆదేశించారు.



ఎస్.కె. రమీజా (ఫైల్)



నూర్జహాన్ బేగం (ఫైల్)



షబీహా(ఫైల్)



జాని బేగం (ఫైల్)



హని (ఫైల్)

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నగరంలోని పేర్నమిట్ట, కుమ్మరిపాలెం, ఎన్‌టిఆర్ కాలనీలలో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కాలువలను శుభ్రం చేశారు. రోడ్ల పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమాలను కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు పరిశీలించారు. రోడ్లు, కాలువలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్థాని కులతో మాట్లాడారు. పారిశుధ్య పనిచేసే కార్మికులు రోజు వస్తున్నారా....? చెత్త తీసుకు వెలుతున్నారా...? అని ఆరాతీశారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ బాబ్జీ ఉన్నారు.

సచివాలయం పరిశీలన....

పోతురాజుపాలెం సచివాలయాన్ని కమిషనర్ వెంకటేశ్వరరావు పరిశీలించారు. జగనన్న సురక్ష సర్వే కార్యక్రమాలను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు పలు సూచనలు చేశారు.

సర్వే విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం.

జగనన్న సురక్ష సర్వేను విజయవంతం చేయాలని ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సిఎస్.పురం-1, 2 సచివాలయం సిబ్బంది, వాలంటీర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి ఇంటింటికీ తిరిగి ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే సేవలు అందించే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఈశ్వరమ్మ, వైసిపి మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, భూమిరెడ్డి వెంకటరెడ్డి, వైసిపి యుటిసి జిల్లా అధ్యక్షుడు మేకల బాలు, ఐ.వీరాంజనేయులు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్‌గా 'కలువ'

తర్లుపాడు : సచివాలయ మండల కన్వీనర్‌గా మండల పరిధిలోని ఉమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కలువ రామాంజనేయరెడ్డిని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మంగళవారం రామాంజనేయరెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామాంజనేయరెడ్డి ఎమ్మెల్యేకి పుష్పగుచ్చాలని అందజేసి, దుశ్శాలువాళతో సన్మానించారు.

యువగళం పాదయాత్రతో ప్రభంజనం

మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



గిద్దలూరులో పాదయాత్ర నిర్వహిస్తున్న అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి - గిద్దలూరు

వైసిపి పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ, భవిష్యత్తు పై ప్రజలకు భరోసానిస్తూ సాగుతున్న టిడిపి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమకాలీన రాజకీయాల్లో సరికొత్త ప్రభంజనాన్ని సష్టిస్తోందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి ఉద్ఘాటించారు. యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు చేరిన సందర్భంగా యువనేతకు శుభాకాంక్షలు తెలియచేస్తూ మంగళవారం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్ర టిడిపి కార్యాలయం వద్ద నుంచి బయలుదేరి అంబేద్కర్ విగ్రహం వరకూ సాగింది. అనంతరం అశోక్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ అమెరికాలోని స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలో చదువుకున్న లోకేష్ ఎర్రటి ఎండలో సామాన్యుల పక్షాన రాష్ట్ర భవిష్యత్తు కోసం వేలాది కిలోమీటర్లు పాదయాత్ర చేస్తుండడం అత్యంత సాహసోపేతమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సంఘీభావ యాత్రల్లో లక్షలాదిమంది టిడిపి కార్యకర్తలు, యువతీ, యువకులు భాగస్వాముల య్యారన్నారు. జగన్మోహన్ రెడ్డి స్వార్థ పూరిత నిర్ణయాలతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థల్ని నిర్వీర్యం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు, పార్లమెంట్ నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. **కొండపి :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా టిడిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. స్థానిక కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు రావిపాటి సీతమ్మ, మండల యువత అధ్యక్షుడు కాలేషా, నాయకులు నేతి రవి, శంకర్, కొల్లూరి మల్లికార్జున, ఐటిడిపి మండల అధ్యక్షుడు బూదవాటి కిరణ్, తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి మహేంద్రబాబు , కోటా వెంకటేశ్వర్లు, ఆర్.బ్రహ్మానందం, గంగాధర్ పాల్గొన్నారు. **పిసిపల్లి :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు పాదయాత్ర 2వేల కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి నాయకులు సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. పెదఅలవలపాడు, పాలేరు బ్రిడ్జి వద్ద నుంచి పాలేరు గంగమ్మ గుడి వరకూ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిరిగి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య, పువ్వాడి నాగరాజు, నేరేడుపల్లి, గుదెవారిపాలెం, వెంగాళాపురం సర్పంచులు పల్లా మల్లికార్జున, కనపర్తి శాంసన్, కరణం తిరుపతయ్య, నాయకులు వై.నాగేంద్ర బాబు, కశిరెడ్డి హనుమారెడ్డి, కశిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మూలే మహేంద్రారెడ్డి, వీరపునేని పెద్దన్న, కె.వీరయ్య, మూలె సత్తిరెడ్డి, ఉప్పుగండ్ల చిన్నశివరామయ్య పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** టిడిపి



శింగరాయకొండలో పాదయాత్ర నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా రెండు వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో సంఘీభావంగా పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు , పార్టీ పరిశీలకులు శ్రీరివాస్, సీనియర్ నాయకులు డాక్టర్ మన్నె రవీంద్ర. టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి, నాయకులు వేగినాటి శ్రీనివాస్, చిట్టేల వెంగళరెడ్డి పాల్గొన్నారు. **శింగరాయకొండ :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రెండు వేల కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా శింగరాయకొండలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం పాత సింగరాయకొండకు పాదయాత్రగా వెళ్లి శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల



పిసిపల్లిలో పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

సింగయ్య, చీమకుర్తి కష్ణ, సన్నిబోయిన శ్రీనివాసులునాయుడు, కూనపురెడ్డి వెంకట సుబ్బారావు, మించల బ్రహ్మయ్య, షేక్.సనావుల్లా, మందలపు గాంధీచౌదరి, ఇమ్మడిశెట్టి రామారావు, నక్క బ్రహ్మేశ్వరరావు, కనిగిరి వెంకటేశ్వర్లు, గాలి హరిబాబు, సుదర్శి ప్రసాదరావు, శీలం సుబ్రహ్మణ్యం, షేక్ అబ్దుల్ సుబహాన్, బైరపునేని మోహన్‌రావు, షేక్ సంధాని, బాషా, కల్లగుంట నరసింహ పాల్గొన్నారు. **ముండ్లమూరు :** టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా సంఘీభావంగా స్థానిక టిడిపి నాయకులు పాదయాత్ర నిర్వహించారు. మండల పరిధిలోని వేంపాడు గ్రామంలోనునన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి గుడి వద్ద నుంచి శంకరాపురం వరకూ సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ ,దర్శి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మందలపు వెంకట్రావు, సర్పంచులు కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి, గజ్జల సుబ్బారెడ్డి, ప్రసాద్, మాజీ సర్పంచులు మేదరమెట్ల వెంకట్రావు, మానం నరసింహరావు, జిల్లెలమూడి చౌదరి, చావా బ్రహ్మయ్య, శ్రీనివాసరావు ,బద్రి గోపాల్, సుంకర రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండ్లకమ్మ ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టాలి

- రైతు సంఘం నాయకుల డిమాండ్

- 17న కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

గుండ్లకమ్మ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి మరమ్మతులు తక్షణమే పూర్తి చేయాలని రైతు కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు జె.జయంతి బాబు, ఎస్‌కె. మాబు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి 13 సంవత్సరాలు గడిచినట్లు తెలిపారు. నేటికీ ఒక్క కాలువ ద్వారా ఎకరానికి కూడా నీరు అందించిన దాఖాలాలు లేవన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూములు, గృహాలు కోల్పోయిన నిర్వాసితులకు రూ.40 కోట్లు చెల్లించకపోవడం బాధకరమని తెలిపారు. ప్రాజెక్టు గేట్లు దెబ్బతిని నెలలతరబడి మరమ్మతులు చేయకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు కాలువలు జమ్ముతో నిండిపోవడంతో కింది ప్రాంతానికి నీరు రాని పరిస్థితి ఉందన్నారు. కాలువలో పేరుకుపోయిన జమ్మును వెంటనే తొలగిం చాలన్నారు. ప్రాజెక్టు సమస్యల పరిష్కరించాలని కోరతూ రైతు కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 17న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్నాలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి జి. బసవపున్నయ్య, కౌలురైతు సంఘం జిల్లా నాయకులు టి.శ్రీకాంత్ ,సిహెచ్. శ్రీరామ్మూర్తి. రావెళ్ల వెంకట్రావు, కాకాని సుబ్బారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

వెలుగు కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

మండల పరిధిలోని మట్టిగుంట గ్రామంలో జలజీవన్ గ్రామైఖ్య సంఘం డ్వాక్రా మహిళలు తమ సమస్యలను పరిష్క రించాలని కోరుతూ వెలుగు కార్యాలయాన్ని మంగళవారం ముట్టడించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి, కంకణాల రమాదేవి మాట్లాడుతూ నూతన కమిటీని ఏర్పాటు చేసేందుకు సమావేశం నిర్వహించాలని ఆరు నెలలుగా కోరుతున్నపటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. కమిటీని మార్చాలంటే సభ్యులు అనుమతి అవసరమని, అయితే అధికారులు అధికారపార్టీ నాయకులు చెప్పినట్లు వివిఒ అధ్యక్షులను మార్చడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘం మహిళలు పాల్గొన్నారు.



వెలుగు కార్యాలయాన్ని ముట్టడించిన మహిళలు

బీసీ బాలుర హాస్టల్‌లో అర్ధాకలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి -రాచర్ల

బీసీబాలుర హాస్టల్ విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తెలిపారు. మండల పరిధిలోని యడవల్లి గ్రామంలోని బీసీ బాలుర హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ బందం మంగళవారం సందర్శించింది. హాస్టల్‌లోని విద్యార్థులు ఆకలితో అల్లాడి పోతున్నట్లుగా ఎస్ఎఫ్ఐ బృందం గుర్తించింది. హాస్టల్‌లో యాభై మంది విద్యార్థులు ఉన్నట్లు రికార్డుల్లో ఉంది. అక్కడ కేవలం ఇరవై అయిదు మంది మాత్రమే ఉన్నారు. హాస్టల్ మారుమూల ప్రాంతంలో ఉండటంతో అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లేదు.మోనూ ప్రకారం. విద్యార్థులు ఇడ్లీలు పెట్టాల్సిఉంది. అన్నం, నీళ్ల పచ్చడి తయారు చేశారు. ఇదేమని హాస్టల్ సిబ్బందిని ప్రశ్నించగా వార్డన్ ఆమేరకే సరుకులు ఇచ్చారని తెలిపారు. వార్డెన్ హాస్టల్‌కు సరిగా రావడం లేదని, తమను పట్టించుకోవడం లేదని, మెనూ సరిగా పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఎస్ఎఫ్ఐ బందం వద్ద వాపోయారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా బీసీ సంక్షేమాధికారికి ఫోన్ ద్వారా హాస్టళ్లలోని పరిస్థితి గురించి వివరించారు. ఆమె స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు గిద్దలూరు అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి జబ్బార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వినోద్, ప్రవీణ్ కుమార్, గిద్దలూరు పట్టణ కార్యదర్శి జీవన్ కుమార్, అధ్యక్షుడు నారాయణ పాల్గొన్నారు



ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న నాయకులు

ఆక్రమణ చెరలో బిట్రగుంట చెరువు

ప్రజాశక్తి - జరుగుమల్లి

జరుగుమల్లి మండలం కె.బిట్రగుంట గ్రామంలోని పిడబ్ల్యుడి చెరువు ఆక్రమణల చెరలో ఉంది. ఈ చెరువు మొత్తం విస్తీర్ణం 324 ఎకరాలు. దీని కింద అధికారికంగా 1,050 ఎకరాల్లో వరి సాగు చేస్తారు, అనధికారికంగా 1,800 ఎకరాల్లో పంట సాగు చేస్తుంటారు. చెరువు కట్ట వెంబడి 20 అడుగుల రోడ్డు ఉంది. ఈ రోడ్డు డంపింగ్ యార్డు నుంచి బెల్లం కోటయ్య ఫాక్టరీ ఉంది. ఇటీవల ఓ రైతు చెరువు కట్ట దున్ని జామాయిల్ సాగు చేశాడు. స్థానికులు ఈ విషయాన్ని విఆర్ఒ బబ్బూరి శ్రీనివాసరావు దృష్టి తీసుకెళ్లారు. దీంతో విఆర్ఒ, విఆర్ఎ చెరువు కట్టను పరిశీలించారు. చెరువు కట్ట ఆక్రమణ గురించి విఆర్ఒను వివరణ కోరగా చెరువు కట్టను దున్ని సాగు చేసిన వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువు కట్ట ఆక్రమణ గురించి తహశీల్దారు దృష్టికి తీసుకెళ్లి ఆక్రమణలను పరిశీలించి తగు చర్యలు తీసు కుంటామని తెలిపారు.



ఆక్రమణకు గురైన చెరువు కట్ట

వాలంటీర్ల నిరసన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ కోటయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌పై చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, ఎఎంసి మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, లక్ష్మా నాయక్, రాంబాబు, చెన్నకేశవులు, వెంకటేశ్వరరెడ్డి, విజయ కుమార్, కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, పి రాములు నాయక్, పాల్గొన్నారు. **గిద్దలూరు :** తమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని వాలంటీర్లు డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను ఖండిస్తూ తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు బొల్లు నవీన్, రంగస్వామి రెడ్డి, మల్లేశ్వరి, సాగర్, శ్రీనివాసులు పాల్గొన్నారు. **తర్లుపాడు :** పవన్ కళ్యాణ్ వాలంటీర్‌లపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బస్టాండ్ సెంటర్‌లో మానవ హారం నిర్వహించారు. పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయం వరకూ ర్యాలీ వెళ్లి ఎంపిడిఒ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూలక్ష్మీ రామ సుబ్బారెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ సత్యనారాయణరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మురారి, జెసిఎస్ కన్వీనర్ రామాంజ నేయరెడ్డి, సర్పంచులు పీ.వరాలు, పెద్దమస్తాన్, జాన్‌రత్నం, రమణయ్య, మండల నాయకులు మందా కొండారెడ్డి, ఎబినేజర్, వాలంటీర్లు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** వాలంటీర్లను క్రిమినల్స్‌గా చిత్రీకరించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధతం చేస్తామని ఎంపిపి రామన మహాలక్ష్మి తెలిపారు. పవన్‌కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు పొల్లా సుబ్రహ్మణ్యం, దేవసహాయం, నాగూర్ యాదవ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ కె.పద్మావతి,వైసిపి కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వైసిపి బిసిసెల్ మండల అధ్యక్షుడు ఎలికా రమణయ్య, ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

కె.ఉప్పలపాడులో 'గడపగడపకూ'

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని కె.ఉప్పలపాడు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి అశోక్‌బాబు గడప గడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు డాకా పిచ్చిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండల పరిధిలోని ఉప్పలపాడు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వైఎస్ఆర్ యుటిసి జిల్లా అధ్యక్షుడు మేకల బాలుయాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ నాయబ్‌రసూల్, వైసిపి నాయకులు భువనగిరి వెంకటయ్య, భుమిరెడ్డి వెంకటరెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ పటాన్ మాబు, బోయమడుగుల సర్పంచి బి.చిరంజీవి, నాగేంద్ర, బుజ్జీ, ఎస్ఎంసి చైర్మన్ గిద్ద ధనలక్ష్మి, గ్రామ పెద్దలు బుడేసాహెబ్, ఏసురత్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండల పరిధిలోని మొగులూరు గ్రామ సచివాలయాన్ని డిపిఒ నారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం చెత్త నుంచి సంపద కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం సచివాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ తాతపూడి సుకుమార్, మోపురి కోటేశ్వరరావు, కర్నాటి వెంకటేశ్వర్లు, ఆవుల నారాయణరెడ్డి, సూరప్పరెడ్డి ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కషి చేస్తున్నట్లు జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని ఉప్పలపాడు ప్రాథమికోన్నత పాఠశాలను జడ్‌పిటిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాబోధన గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో సమీక్షించారు. జగనన్న గోరు ముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న రాగిజావను రుచి చూసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ బొర్రాజు రమణయ్య, గ్రామస్తుడు కేతనబోయిన పెద్దయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ నాయబ్ రసూల్, ఉపాధ్యాయులు కమ్మనేతి వెంకటేశ్వర్లు, ఖాజా రహంతుల్లా, అంతోనీ, రామయ్య, ఆనంద్ బాబు, పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దోర్నాలలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఎంపిపి గుమ్మా పద్మజ మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు అందజేసిన జగనన్న కిట్లు, విద్యా నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ మస్తాన్ నాయక్, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు దర్శనం నాగయ్య, గుమ్మా యల్లేష్, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయులు వర్ధన్, విద్యార్థులు, ఎంపిటిసిలు, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఎంపిపి గుమ్మా పద్మజ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

అధికారులు, సిబ్బంది రైతులకు, ప్రజలకు చేరువయ్యే విధంగా పని చేయాలని ఎంపిపి గుమ్మా పద్మజ తెలిపారు. మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా సమీక్షించారు. ప్రజలకు సమస్యలు, ఇబ్బందులు లేకుండా పని చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యాయని, వారికి అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం, హార్టికల్చర్ ద్వారా రైతులు మొక్కలు ఉపయోగించుకునేలా అవగాహన కల్పించారు. సమావేశానికి జడ్‌పిటిసి గైర్హాజరు కావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ విజయ, డిప్యూటీ తహశీల్దారు అరుణాదేవి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు పరిచూరి సురేఖ, దర్శనం నాగయ్య, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

దొంగల్ని అరెస్టు చేయలేదు

- బంగారం రికవరీ లేదు
- కేసు పరిష్కారం అయిందని సమాధానం
- జగనన్నకు చెబుదాంలో బాధితుడికి వింత సమాధానం

ప్రజాశక్తి-పంగులూరు

దీర్ఘకాలంగా పరిష్కారం గాని సమస్యలను, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి 'జగనన్నకి చెబుదాం' కార్యక్రమం ద్వారా, 1902కు ఫోన్ చేస్తే సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం చెబుతున్న మాటలు ఒట్టి బూటకమని అర్థమవుతోంది. సమస్యను పరిష్కరించకుండానే పరిష్కారమైనట్టు చెప్పడం విడ్డూరంగా ఉంటోంది. బాధితులను చల్లబరిచేందుకే ప్రభుత్వం మాయమాటలు చెబుతోందని ఈ సంఘటన ద్వారా రుజువు అవుతోంది. మండలంలోని ముప్పవరం గ్రామంలో గల, విశ్రాంత ఉపాధ్యాయుడు పులికం పరంధామరెడ్డి ఇంటిలో 2021 మార్చి 17వ తేదీన భారీ దొంగతనం జరిగింది. 52 సవర్ల బంగారాన్ని దొంగలు దోచుకెళ్లారు. ఆ సమయంలో పరంధామరెడ్డి బైపాస్ సర్జరీ చేయించుకుని ఒంగోలు హాస్పిటల్‌లో ఉన్నాడు. కుటుంబం మొత్తం ఒంగోలులో ఉండటం వలన, దొంగలు తెలివిగా చోరీకి పాల్పడ్డారు. ఈ 52 సవర్ల బంగారంలో కొంత బంధువులది కూడా ఉంది. దొంగతనం జరిగిన విషయం తెలుసుకొని ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు, రేణింగవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పరిశీలన చేసి



వేలిముద్రలు సేకరిస్తున్న క్యూస్ టీం (ఫైల్)

ఈ దొంగతనంలో ముగ్గురు వ్యక్తులు పాల్గొన్నారని, ఈ ముగ్గురు తమిళనాడుకు చెందిన వారుగా తేల్చారు. కొంతకాలం గడిచిన తర్వాత ఆ ముగ్గురిలో ఇద్దరు ముద్దాయిలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురిలో ప్రధాన ముద్దాయి అయిన మహమ్మద్ రఫీ తమిళనాడులోని జైల్లో వేరే కేసులో ఏడాది జైలు శిక్ష అనుభవించాడు. దొంగిలించిన బంగారం మొత్తం మహమ్మద్ రఫీ దగ్గర ఉందని తేలడంతో, జైలు శిక్ష అయిపోయిన తర్వాత బంగారాన్ని అతని దగ్గర నుంచి రాబట్టి రికవరీ చేస్తామని పోలీసులు బాధితుడు పరంధామరెడ్డికి చెప్పారు. తరువాత ఏడాది గడిచిపోయి, ప్రధాన ముద్దాయి మహమ్మద్ రఫీ జైలు శిక్ష పూర్తయి జైలు నుంచి విడుదలయ్యాడు. అయితే జైలు నుంచి విడుదలైన రఫీ తన నివాసం మార్చాడని, తను ఎక్కడ ఉంటున్నాడో సమాచారం లేదని చెప్పుకుంటూ వచ్చారు. విడుదలైన రఫీ దగ్గర తమిళనాడు పోలీసులు బంగారం తీసుకొని, వేరే కేసుల్లో బాధితులకు ఆ బంగారాన్ని రికవరీ చేసినట్లు అక్కడ పోలీసులు తెలిపారని, రేణింగవరం పోలీసులు పరంధామరెడ్డికి చెప్పారు. నాలుగో సంవత్సరం జరుగుతున్నా ఇంతవరకు ఒక్క గ్రాము బంగారాన్ని కూడా బాధితుడైన పరంధామరెడ్డికి పోలీసులు అప్పజెప్పింది లేదు. ఈ విషయమై పరంధామరెడ్డి ఎస్పీ, డిఐజి వంటి పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం దక్కలేదు. నిరాశతో ఉన్న బాధితుడు పరంధామరెడ్డికి, జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం కొంత ఆశను కలిగించింది. ముఖ్యమంత్రికి చెబితే తన సమస్య పరిష్కారం అవుతుందని భావించిన పరంధామిరెడ్డి, 1902 ఫోన్ నెంబర్ ద్వారా జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి తన బాధను వివరించి చెప్పాడు. ఇటీవల ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పరంధామ రెడ్డికి ఒక లెటర్ వచ్చింది. అందులో జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా మీ సమస్య పరిష్కారం అయింది అని వచ్చింది. ఈ లెటర్ చూసిన పరంధామరెడ్డి ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యాడు. దొంగతనం జరిగి నాలుగు సంవత్సరాలు అవుతున్నా, ఇక్కడి పోలీసులు ఇంతవరకు ప్రధాన ముద్దాయి మహమ్మద్ రఫీ దగ్గరకు వెళ్లలేదు. ఇంతవరకు ఒక్క గ్రాము బంగారం రికవరీ చేయలేదు. తాను పెట్టిన కేసు ఒక కొలిక్కి రాలేదు. అయినా తన కేసు పరిష్కారం అయినట్లు రావడం ఏమిటి అని 'ప్రజాశక్తి' ముందు ఆయన ఆశ్చర్యాన్ని, బాధను వ్యక్తం చేశాడు. జగనన్నకు చెబుదామనే కార్యక్రమం వాస్తవాలను దాచిపెట్టి, బాధితులకు సమస్యను పరిష్కారం చేయకుండా దాటవేయటమేనా అని ఆవేదన వ్యక్తం చేశారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-చిన్నగంజాం

చిన్నగంజాం మండలం కడవకుదురు గ్రామ సచివాలయం-2 వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. సచివాల పరిధిలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, కౌంటర్లు, అందుతున్న ప్రభుత్వ సేవలపై అధికారులను ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ చేతుల మీదుగా 319 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను అందిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి వచ్చి అర్హులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ముఖ్యంగా సచివాలయాల పరిధిలో 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. కడవకుదురు గ్రామంలోని రెండు సచివాలయాల పరిధిలో 700 మందికి ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నామని వివరించారు. చిన్నగంజాం మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి జలజీవన్ మిషన్ ద్వారా పనులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ జవాబుదారీతనంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. గాంధీజీ కలలుగన్న



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేస్తూ గ్రామ సచివాలయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానకర్తలుగా వాలంటీర్ల వ్యవస్థను రూపకల్పన చేసి ప్రభుత్వ సేవలను అందించడం అభినందనీయమన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమాలతో అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రతి ఇంటికి తీసుకుని వెళ్లేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తున్నారని వివరించారు. అభివద్ధికి దూరంగా ఉన్న చిన్నగంజాం మండలంలోని గ్రామాలను సస్యశ్యామల చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. చీరాల ఆర్‌డిఓ పి సరోజిని మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. ఉన్నతమైన ఆశయంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. ముఖ్యంగా నవరత్నాలు కార్యక్రమంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందించడానికి సంక్షేమ క్యాలెండర్ ప్రకటించి అమలు చేయడం సంతోషదాయకమన్నారు. కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎన్ మదన్ మోహన్‌శెట్టి, మండల ప్రత్యేక అధికారి, ప్రకాశం జడ్పీ డిప్యూటీ సీఈఓ ఎన్ హనుమంతరావు, జగనన్న సురక్ష కార్యక్రమం ప్రత్యేక అధికారి, జిల్లా వ్యాధి నిరోధక అధికారి వెంకటేశ్వర్లు, తహశీల్దారు పార్వతి, ఎంపీడీవో స్వరూపరాణి, సర్పంచ్ గొల్లమూరి శివకుమారి, ఎంపిటిసి వెంకట సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. **భట్టిప్రోలు :** మండలంలోని ఐలవరం, సురేపల్లి గ్రామాలలో మంగళవారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున చేతుల మీదుగా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కాగా ఇప్పటి వరకు జరిగిన శిబిరాల ద్వారా 1080 పత్రాలు అందజేసినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి, సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, ఎంపిటిసి మురుగుడు సత్యనారాయణ, ఎంపిడిఓ చంద్రశేఖర్ తహసీల్దార్ వెంకటేశ్వరరావు, నాయకులు పిచ్చయ్య శాస్త్రి, చిన బుజ్జి తదితరులు పాల్గొన్నారు. **కొల్లూరు :** కొల్లూరు మండల పరిధిలోని దోనేపూడి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను ఎంపీడీవో ఐ సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాందాస్ ఆర్ఐ త్రివేణి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేత

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా కొల్లూరు మండలం క్రాప గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టంగా తీసుకుని గ్రామాల్లో అర్హత కలిగి ఉండి సర్టిఫికెట్లు కౌలు రైతు కార్డులు అందనివారు ఈ అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రమణ, ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఈవోపీఆర్‌డి రవిబాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



భట్టిప్రోలులో సర్టిఫికెట్లు అందజేస్తున్న మంత్రి నాగార్జున



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

వైద్యసిబ్బంది ర్యాలీ

ప్రజాశక్తి-అద్దంకి

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ మరియు మానవహారం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కాకాని పాలెం యుపిహెచ్‌సి వైద్యులు మునగ నాగసాయి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కాపర్‌టీ ఆకారంలో నిలబడి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశాలు వైద్యశాల సిబ్బంది, హెల్త్ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో మోదేపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి ఎన్ జయచంద్రరావు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వైద్య సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రవికుమార్

ఎన్‌సిసితో ప్రయోజనాలు

ప్రజాశక్తి-చీరాల

ఎన్‌సిసిలో చేరటం ద్వారా క్రమశిక్షణ, అంకితభావం, కష్టపడేతత్వం, నాయకత్వ లక్షణాలు అలవడతాయని, ప్రస్తుత కార్పొరేట్ ప్రపంచానికి ఈ లక్షణాలు ఎంతో అవసరమని సీఈసీ ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ పేర్కొన్నారు. కంబైండ్ ఏన్యువల్ ట్రైనింగ్ (సిఏటిసీ) క్యాంపులో పాల్గొనేందుకు చీరాల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మంగళవారం బయలుదేరారు. ఈ సందర్భంగా ఎన్సిసి క్యాడెట్లను ఉద్దేశించి ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో నాణ్యమైన చదువు అందించటంతో పాటు, ఎన్సిసిలో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నమన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్సిసి ఉండటం అరుదైన విషయమని, ఇందులో కూడా తమ విద్యార్థులు రాణించి ఎన్‌సిసిలో అనేక పథకాలు, అవార్డులు తెస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన జాతీయ ఎన్సీసీ శిబిరంలో నలుగురు విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. ఈ నెల 14 నుంచి 23 వరకు సికింద్రాబాద్‌లో జరిగే నేషనల్ క్యాంపునకు మరో 15 మంది ఎంపికయ్యారన్నారు. ఎన్సిసిలో ఇంతమంది విద్యార్థులు జాతీయ స్థాయిలో ఎంపిక కావడం హర్షణీయమన్నారు. నిబద్ధత, క్రమశిక్షణ అంకితభావంతోనే ఈ ఘనతను సాధించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎన్సీసీని మరింతగా విస్తత పరుస్తామని తెలిపారు. విద్యార్థులకు కూడా ఎన్సిసి వలన ఎంతో ఉపయోగం ఉందన్నారు. సి సర్టిఫికెట్‌తో మంచి ఉద్యోగాలు దక్కించుకొనే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఎన్సీసీలో నేర్చుకుని అనేక అంశాలు ఉద్యోగ జీవితంలో అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి హరీష్, క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య


ప్రజలతో మాట్లాడుతున్న బాచిన కృష్ణచైతన్య

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలూ కృషి చేస్తూ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి దేశంలోనే సంక్షేమ సారథిగా నిలిచారని శాప్ నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బాచిన కష్ణచైతన్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బల్లికురవ గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చైతన్య ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం పనితీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం స్ఫూర్తితో గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చి వాలంటీర్ల వ్యవస్థతో గడప వద్దకే సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం, మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలే రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా.. మరొకసారి ప్రజలంతా జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు నాయకులు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి,మండల కో అప్షన్ సభ్యులు షేక్.శ్రీను వలి, జెసిఎస్ మండల ఇన్చార్జి టి నరేష్, సర్పంచులు ధూళిపాళ్ల బుల్లిరామయ్య, పసల అంజలి నాగేశ్వరరావు, మాదాల కష్ణకుమారి శివన్నారాయణ, పావులూరి రామచంద్రరావు, చల్లగుండ్ల కోటి స్వామి, మంద వీరనారాయణ పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బూచేపల్లి

13న మెగా కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రముఖ వర్ధమాన సినీనటులు, కీర్తిశేషులు బూచేపల్లి కమలాకరరెడ్డి వర్ధంతి సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్టు నిర్వాహకులు జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక బూచేపల్లి కమలాకరరెడ్డి పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 13న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గుంటూరు జిల్లా కంటి పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కంటి పరీక్షలకు వచ్చేవారు ఓటరు కార్డు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలు తెచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా మెగా వైద్యశిబిరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మండల వైసిపి కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, వైస్ ఛైర్మన్ బి వెంకటరెడ్డి, మండల వైసిపి నాయకులు కె శేఖరరెడ్డి, చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, భీమన వెంకటరావు, బి వెంకటరెడ్డి, తప్పెట బాబూరావు, ఎన్ మాణిక్యం, డి వెంకటరావు, ఆముదాలపల్లి రామబ్రహ్మం పాల్గొన్నారు.

ఎలాంటి సమస్య ఉన్నా..

ప్రజాసేవకుడిగా పరిష్కరిస్తా..

మంత్రి ఆదిమూలపు సురేష్


మాట్లాడుతున్న ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఎలాంటి సమస్య ఉన్నా తెలియజేస్తే ప్రజా సేవకుడిగా పరిష్కరిస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మంగళవారం పెద్దదోర్నాల మండలంలోని యడవల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు సంక్షేమ పథకాల గురించి వివరించి, బుక్‌లెట్‌ను అందజేశారు. 'అవ్వా మీకు ఫించన్ అందుతుందా, అక్కా ఇల్లు మంజూరు చేశారా, సొంతింటిని నిర్మించుకుంటున్నారా, పథకాల లబ్ధి ఇంటి వద్దకే అందుతోందా..' అంటూ ప్రజలను పలకరించారు. అర్హులైనవారికైనా పథకాలు అందలేదంటే వాలంటీర్లకు తెలిపితే వెంటనే లబ్ధి చేకూరేలా చూస్తారని తెలిపారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏదైనా సమస్య వస్తే మండల అధికారులు, ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ప్రస్తుతం సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని, ప్రజల సమస్యలను 24 గంటల్లో పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..

సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి అర్హులందరికీ పథకాలు అందేలా సమపాలన చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, నాయకులు అమ్మిరెడ్డి రామిరెడ్డి, ఆల్లు ఆంజనేయరెడ్డి, యక్కంటి శ్రీకాంత్‌రెడ్డి, చిట్టేల వెంకటేశ్వరరెడ్డి, అలుగుల లక్ష్మయ్య, గంటా గురువారెడ్డి, గుమ్మా యల్లేష్, ఎంపిడిఓ విజయ, ఎంఈవో మస్తాన్ నాయక్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే

నిరవధిక సమ్మెకు సిద్ధం

- ఒంగోలు, బాపట్లలో అంగన్‌వాడీల మానవహారం
- బాపట్లలో ముప్పావు గంట పాటు నిలిచిన ట్రాఫిక్


ఒంగోలులో అంగన్‌వాడీల మానవహారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ పిలుపునిచ్చారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన 36 గంటల నిరసన కార్యక్రమం విజయవంతమైంది. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ఒంగోలు చర్చి సెంటర్ వద్ద అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు మానవహారంగా ఏర్పడ్డారు. దీంతో సుమారు గంట పాటు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. నిరసన కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వై.సత్యవతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎం.రమేష్ మాట్లాడుతూ 'మాట తప్పను మడమ తిప్పను' అన్న సిఎం జగన్మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన నెరవేర్చక పోవడం మాట తప్పడం కాదా? అని ప్రశ్నించారు. అన్ని తరగతులకు బటన్ నొక్కుతున్నానంటున్న ముఖ్యమంత్రి అంగన్‌వాడీలకు బటన్ నొక్కి సకాలంలో జీతాలు ఎందుకు వేయటం లేదన్నారు. సిఐటియు మాజీ జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ళ కాలంలో ఐసి డిఎస్‌ను నిర్వీర్యం చేస్తోందన్నారు. ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా 2020 నూతన విద్యా విధానం తీసుకొచ్చిందని, దానికి వత్తాసుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయాలని, ఫౌండేషన్ స్కూల్‌గా మార్చాలని రకరకాల జిమిక్కులు చేసిందన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే గతంలో చంద్రబాబుకు పట్టిన గతే జగన్మోహన్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ పేదలకు పౌష్టికాహారం అందించడానికి అవసరమైన బడ్జెట్ కోత పెట్టడం దారుణమన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని, సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు.

డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేత

అంగన్‌వాడీ నిరసన శిబిరం వద్దకు వచ్చిన డిఆర్‌ఒ ఆర్.శ్రీలతకు యూనియన్ నేతలు సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. హత్యకు గురైన హనుమాయమ్మ కేసును ప్రత్యేక కేసుగా పరిగణించి ఆదుకుంటామని డిఆర్‌ఒ హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ సమస్యలపై సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిరసన కార్యక్రమానికి కెవిపియస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి విభాగం రాష్ట్ర నాయకులు ఉద్దండి మల్లికార్జునరావు, తెలుగు నాడు అంగన్వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్ది శెట్టి వరలక్ష్మి, తెలుగు మహిళా నాయకురాలు గుంజి విజయలక్ష్మి మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసరావు, జివి కొండారెడ్డి, పి.కల్పన, టి.మహేష్, పి.సి.కేశవరావు, బి.సుబ్బారావు, టి.రంగారావు, టి.రాము, పిరూబెన్, వి.మోజెస్ , ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఐవి రాఘవమ్మ, అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి కెవి సుబ్బమ్మ, నాయకులు ఎం.ధనలక్ష్మి, సుజాత, మధురవాణి, జయప్రద, ప్రశాంతి పాల్గొన్నారు.


ఒంగోలులో నిరసనను ఉద్దేశించి మాట్లాడుతున్న హనీఫ్

అంగన్‌వాడీల భారీ మానవహారం

బాపట్ల: అంగన్వాడీల 36 గంటల ధర్నా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం బాపట్ల పాత బస్టాండ్ కూడలిలో మానవహారంగా ఏర్పడడంతో ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి నిలిచిపోయిన వాహనాలను పట్టణ సీఐ కష్ణయ్య నాయకత్వంలో దారి మళ్లించారు. అంగన్‌వాడీల నిరసన కార్యక్రమానికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాపట్ల జిల్లా అధ్యక్షురాలు కె.రూన్సీ అధ్యక్షత వహించారు. బాపట్ల పాత బస్టాండ్ సెంటర్లో నిరసన శిబిరం వద్ద అంగన్వాడీలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. అంగన్వాడీ వర్కర్లు హెల్పర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. 35 ఏళ్ల పాటు ప్రభుత్వానికి సేవ చేస్తున్న అంగన్వాడీ వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్,ఐ పెన్షన్ సదుపాయం లేకపోవడంతో రిటైర్మెంట్ అయిన తర్వాత భిక్షాటన చేయవలసిన పరిస్థితి వస్తుందన్నారు. అంగన్వాడీ వర్కర్లు ప్రభుత్వ ఉద్యోగులు అంటూ సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి పి.రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ వేతనాలు పెంచుతామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారన్నారు. సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే కాలంలో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఐసిడిఎస్ పీడీ కార్యాలయం తరపున బాపట్ల సిడిపిఓ శైలజ ధర్నా శిబిరాన్ని సందర్శించారు. స్థానికంగా ఉన్న సమస్యలపై యూనియన్ నాయకత్వం ద్వారా వచ్చిన సమస్యలు పరిష్కరించాలని పీడీ దష్టికి తీసుకెళ్తానని, సమస్యలు పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని సిడిపిఓ శైలజ తెలిపారు.


బాపట్లలో అంగన్‌వాడీల నిరసనను ఉద్దేశించి మాట్లాడుతున్న రమాదేవి

ధర్నాకు నరేంద్రవర్మ మద్దతు

బాపట్లలో 36 గంటల పాటు అంగన్వాడీల ధర్నా నిరసన కార్యక్రమానికి బాపట్ల తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేసిన నరేంద్ర వర్మ సంఘీభావం తెలిపారు. మంగళవారం ధర్నా శిబిరాన్ని నరేంద్ర వర్మ సందర్శించారు. కార్యక్రమానికి పలు ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. బిఎస్పీ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు పఠాన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.గంగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ఆర్య, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి.ధనలక్ష్మి, ఐఎల్‌టిడి చీరాల బ్రాంచ్ కార్యదర్శి సుధీర్, ఐకెపి వివోఏ నాయకులు కే.లక్ష్మి, జనవిజ్ఞాన వేదిక నాయకులు భాస్కరరావు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్, జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రమీల, శారద, రత్నకుమారి, మేరీ మణి, బ్యూలా పాల్గొన్నారు.